క్లుప్తంగా

భక్తి శ్రద్ధలతో మేలు కొలుపులు



చూచుకొండలో మేలుకొలుపులు

మునగపాక: చూచుకొండలో మేలుకొలుపుల కార్యక్రమం భక్తి శ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ధనుర్మాసంలో భాగంగా డిసెంబర్ 16న ప్రారంభమైన మేలుకొలుపు నిర్విరామంగా సాగుతుంది. పిల్లలు,పెద్దలు వేకువ జామున నిద్రలేచి భజనలు చేసుకుంటూ గ్రామంలోని పలు దేవాలయాలకు వెళ్లి దేవుళ్లను మేలు కొలుపుతున్నారు. ఎంతో ఉత్సాహంగా మేలుకొలుపు జరుగుతుంది. భోగి పండగతో మేలు కొలుపు ముగుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

దుప్పుతూరులో మేలుకొలుపులు

అచ్యుతాపురం : దుప్పుతూరులో సోమవారం మేలుకొలుపులు నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకొని బ్రహ్మ ముహూర్తాన భక్తులు రాముని అక్షింతలు తలపై పెట్టుకొని గ్రామంలో మేలు కొలుపుల్లో పాల్గొన్నారు. కొల్లి అప్పారావు, మద్దాల రమణరావు, దేశంశెట్టి కృష్ణవేణి, ధార్మిక సమితి సభ్యులు పాల్గొన్నారు.

దుర్గగుడికి సైకిల్ యాత్ర



విజయవాడ దుర్గమ్మ సన్నిధికి సైకిల్‌పై బయలుదేరుతున్న శ్రీనివాసరావు

యలమంచిలి రూరల్ : విజయవాడ కనక దుర్గమ్మ గుడి యాత్రకు వరుసగా నాలుగోసారి యలమంచిలి ధర్మవరంకు చెందిన ముత్తిరెడ్డి శ్రీనివాసరావు సోమవారం బయలుదేరారు. స్థానిక కనకమహాలక్ష్మి భవానీ భక్త బృందంలో సభ్యుడిగా ఉన్న శ్రీనివాసరావు ప్రతి ఏటా భవానీ దీక్ష చేపడుతూ సైకిల్‌పై అమ్మవారి గుడికి బయలుదేరి వెళ్లి యాత్రను విజయవంతంగా పూర్తి చేస్తున్నారు. నాలుగో ఏడాది కూడా యాత్రకు బయలుదేరి వెళ్లిన శ్రీనివాసరావుకు సోమవారం కనకదుర్గమ్మ ఆలయం వద్ద భవానీ దీక్షదారులు సాదరంగా వీడ్కోలు పలికారు. ఆ దుర్గమ్మ దయతో సకల శుభాలు కలుగుతాయన్న విశ్వాసంతో ప్రతి ఏటా దీక్ష చేపట్టి, సైకిల్ యాత్ర చేస్తున్నట్టు శ్రీనివాసరావు తెలిపారు. గురుభవానీలు కనక, తాటిపాకల చిన్ని, తాటిపాకల నాని, పలువురు భవానీ భక్తులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాల లబ్ధిపై అవగాహన



రైతుకు కిసాన్ కార్డు అందజేస్తున్న అందజేస్తున్న ప్రత్యేకాధికారి మహేష్

ఎస్.రాయవరం : గ్రామ స్థాయిలో కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధిపై ప్రజాభిప్రాయ తెలుసుకునేందుకు పేటసూదిపురం, సర్వసిద్ధిలో వికసిత్ భారత్ కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలో వాహనం ద్వారా ప్రదర్శన చేసి కేంద్ర పథకాలు వివరాలు వివరిస్తూ ఏమేర ప్రయోజనం పొందారన్న విషయాలు తెలుసుకున్నారు. ఎన్‌ఆర్‌జీఎస్ పథకం నిర్వహణపై ఉపాధి కూలీలకు ప్రయోజనం, అభివృద్ధి పనులు గురించి తెలుసుకున్నారు. రైతులు రైతు భరోసాతో సంతృప్తి చెందుతున్నారన్న విషయంపై వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి మహేష్, ఎంపీడీవో రామచంద్రమూర్తి, సర్పంచ్‌లు కర్ణం మేఘమాల భవాని, కురందాసు గణేష్, పంచాయతీ కార్యదర్శులు చంద్రకళ, శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

ఆయుష్మాన్ భారత్ కార్డుల పంపిణీ



ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేస్తున్న బీజేపీ నాయకుడు కాలేశ్వరరావు

మునగపాక : కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ సీనియర్ నేత మళ్ల కాలేశ్వరరావు కోరారు. మండలంలోని పాటిపల్లి, నారాయుడుపాలెం గ్రామాల్లో సోమవారం వికసిత్ భారత్ సంకల్పయాత్రలో భాగంగా ఆయన ఆయుష్మాన్ భారత్ కార్డులు అందజేశారు. ఈ కార్డు ద్వారా ప్రతి వ్యక్తికి రూ.5 లక్షల విలువైన ఆరోగ్య బీమా రక్షణ కలుగుతుందన్నారు. ఈ కార్డు దేశంలో ఎక్కడైనా చెల్లుబాటు అవుతుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కృష్ణవేణి, సూరిబాబు, జగ్గప్పారావు పాల్గొన్నారు.

నేతన్నకు అభయ హస్తం





మగ్గంపై చేనేత వస్త్రాలు నేస్తున్న చేనేత కార్మికులు

పాయకరావుపేట: రాష్ట్రంలో ఉనికి కోల్పోతున్న చేనేత వృత్తి దారులకు మహానేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి జీవం పోశారు. గడచిన ప్రభుత్వంలో నిర్వీర్యం అయిపోతున్న చేనేత కార్మికుల బతుకులకు ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి భరోసా ఇచ్చి ఆర్థికంగా ఆదుకుంటున్నారు. పెరిగిన ధరలతో చేనేత వృత్తి చేయలేక బతకడమే కష్టం అనుకుంటున్న తరుణంలో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల ముందు స్వయంగా చేనేత కార్మికుల కష్టాలను, సమస్యలను, ఇబ్బందులను పరిశీలించారు. ఎన్నికలు అనంతరం వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడంతో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలతో పాటు చేనేత కార్మికులకు కూడా ఇచ్చిన హామీలను నేరవేరారు.

రూ.24వేల ఆర్థిక సాయం

చేనేత కార్మికులకు నేతన్న నేస్తం పథకం ద్వారా సంవత్సరానికి 24 వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నారు. ఇప్పటివరకు 4 సంవత్సరాలు వరుసగా రూ.24 వేలు చొప్పున లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేశారు. ఇందులో భాగంగా పాయకరావుపేట పట్టణంలో 93 మంది చేనేత కుటుంబీకులు చేనేత పైనే వస్త్రాలు తయారు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. వీరందరికీ సంవత్సరానికి 24 వేల రూపాయలు ఆర్థిక సాయం అందడంతో ఎంతో ఆనందం వ్యక్తం చేస్తున్నారు. నేతన్న నేస్తం ద్వారా తాము ఆర్థిక సమస్యల నుంచి గట్టెక్కగలమని, తమ సమస్యల పరిష్కారం జరుగుతుందని పలువురు చేనేత కార్మికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

చేనేత కార్మికుల ఆశలు చిగురించాయి



వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో చేనేత కార్మికుల ఆశలు చిగురించాయి. ఆర్థిక సమస్యలు పరిష్కారం అవుతున్నాయి. సంవత్సరానికి రూ.24 వేలు అందుతున్నాయి. ఎంతో ఆనందంగా ఉంది. గతంలో ఏ ప్రభుత్వం నగదు సాయం చేయలేదు. ప్రస్తుతం ఈ ఆర్థిక సాయంతో మరలా చేనేత పనులు చేసుకుంటున్నాం.

– నల్లా వీర నాగేశ్వరరావు, చేనేత కార్మికుడు, పాయకరావుపేట

ఆర్థికంగా ఆదుకున్నారు..



ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి చేనేత కార్మికులకు ఇచ్చిన మాట ప్రకారం సంవత్సరానికి 24 వేల రూపాయలు జమ చేస్తున్నారు. కరోనా సమయంలో కూడా నగదు బ్యాంకు అకౌంటులో వేసి ఆర్థికంగా ఎంతో ఆదుకున్నారు. మాకు ఒద్దరు పిల్లలు ఉన్నారు. అమ్మ ఒడితో పాటు, నేతన్న నేస్తం కూడా వస్తుంది. ఆనందంగా వున్నాం. ఇద్దరం కలిసి చేనేత పనులు చేసుకుంటున్నాం. పిల్లలు బాగా బాగా చదువుకుంటున్నారు. కుటుంబంలో ఆర్థిక సమస్యలు తగ్గాయి.

– నల్లా మాధవి, చేనేత కార్మికురాలు, పాయకరావుపేట

చేనేత వృత్తికి మునుపటి వైభవం



చేనేత కార్మికులు ఎన్నో ఇబ్బందులు పడుతున్న సమయంలోను గత ప్రభుత్వాలు కార్మికులకు ఏమీ చేయలేదు. ప్రస్తుతం ముఖ్యమంత్రి చేనేత కార్మికులకు నేతన్న నేస్తం ద్వారా ఆర్థికంగా ఆదుకుంటున్నారు. ఎంతో సంతోషంగా వుంది. మరలా చేనేత వృత్తికి, చేనేత కార్మికులకు గుర్తింపు తీసుకువచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికే దక్కింది. గతంలో ఏ ప్రభుత్వం కూడా చేనేత కార్మికులను ఆదుకోలేదు.

– బల్లా శివశంకర్రావు, చేనేత కార్మికుడు, పాయకరావుపేట

ప్రభుత్వ పథకాల అమలులో వలంటీర్ల పాత్ర కీలకం



వలంటీర్‌లకు దుస్తులు పంపిణీ చేస్తున్న కౌన్సిలర్ పడాల కావ్యశ్రీను

యలమంచిలి : వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను లబ్ధిదారులకు అందించడంలో వలంటీర్ల పాత్ర ఎంతో క్రియాశీలకంగా ఉందని 17 వ వార్డు కౌన్సిలర్ పడాల కావ్యశ్రీనివాస్ అన్నారు. నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకుని యలమంచిలి మున్సిపాలిటీ పరిధి రామ్‌నగర్ 17వ వార్డులో వలంటీర్లకు కౌన్సిలర్ కావ్య శ్రీనివాస్ సోమవారం వారి ఇంటి వద్ద వస్త్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మంచి ఆలోచనతో వలంటీర్ వ్యవస్థను స్థాపించి ప్రతి పల్లె, పట్టణాల్లో ప్రజలకు పథకాలు చేరవేస్తున్నారని, వలంటీర్లకు గౌరవప్రదమైన వేతనం అందిస్తూ ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధిని కల్పిస్తున్నారని అన్నారు. అయితే ఇటీవల కాలంలో వలంటీర్లపై పచ్చపత్రికలు, తెలుగుదేశం పార్టీ నాయకులు ఓర్వలేనితనంతో అవాకులు చవాకులు పేలుతున్నారని విమర్శించారు. ప్రజలకు కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రతి ఒక్క ఇంటికి వెళ్లి వలంటీర్లు సేవలందించారని కితాబునిచ్చారు. మన రాష్ట్రంలో వలంటీర్ల వ్యవస్థను చూసి పక్క రాష్ట్రాలు కూడా అమలు చేయాలని చూస్తున్నాయన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డి మరలా సీఎం అవ్వడం తథ్యమని, అలాగే వలంటీర్లకు మంచి భవిష్యత్‌ను కల్పించనున్నారని అన్నారు.

వైకుంఠ వాసునిగా ఉపమాక వెంకన్న



ఉపమాకలో భక్తులకు వైకుంఠవాసునిగా దర్శనమిస్తున్న స్వామివారు

నక్కపల్లి: ఉపమాక వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఆంగ్ల నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని సోమవారం స్వామివారిని వైకుంఠ వాసునిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. ధనుర్మాసంలో ఏకాదశినాడు ప్రారంభమైన రాపత్తు అధ్యయనోత్సవాల చివరి రోజైన సోమవారం ఉదయం స్వామివారి మూలవిరాట్‌కు పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం పరమ పదం ఉత్సవం నిర్వహించారు. శ్రీదేవీ , భూదేవీ సమేత వేంకటేశ్వర స్వామివారిని వైకుంఠ వాసునిగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. నమ్మాళ్వార్లు, రామానుజుల వారిని సప్పరం వాహనంపై అలంకరించి స్వామివారికి అభిముఖంగా ఉంచి తిరువీధి సేవ నిర్వహించారు. సోమవారం పరమపదం ఉత్సవం నిర్వహించడంతో రాపత్తు అధ్యయనోత్సవాలు ముగిసినట్టేనని ప్రధానార్చకులు గొట్టుముక్కల వర ప్రసాద్ తెలిపారు.

అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ

రాంబిల్లి : దిమిలిలో సోమవారం అయోధ్య రాముడి అక్షింతలు పంపిణీ చేసారు. రామ భక్తులు ఇంటింటికీ వెళ్లి అక్షింతలు అందజేశారు. ఈ నెల 22న అయోధ్యలో రాముడు విగ్రహ ప్రతిష్ట, రామ మందిరం ప్రారంభం నేపద్యంలో ఇంటింటా దీపాలు వెలిగించాలని సూచించారు.

ఒంపోలులో నేడు జగనన్న ఆరోగ్య సురక్ష

మునగపాక : ఒంపోలులో రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరుగుతుందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు జరిగే శిబిరానికి ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు, వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్, డీసీసీబీ మాజీ చైర్మన్ యు.సుకుమారవర్మ హాజరవుతారన్నారు. శిబిరాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని అచ్చియ్యనాయుడు కోరారు.

కోటవురట్ల: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం మండలంలో మంగళవారం నుంచి ప్రారంభమవుతుందని ఎంపీడీవో కాశీవిశ్వనాథ రావు తెలిపారు. ఇందుకోసం ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ నెల 2న చౌడువాడ, 9న యండపల్లి, 19న కై లాసపట్నం, 23న కోటవురట్ల-2, ఫిబ్రవరి 2న కోటవురట్ల-1, ఫిబ్రవరి 16న రామచంద్రపాలెం, ఫిబ్రవరి 20న పందూరు, ఫిబ్రవరి 27న కొడవటిపూడి, మార్చి 4న లింగాపురం, మార్చి 12న పాములవాక, మార్చి 22న కె.తంగేడు, మార్చి 26న రాజుపేట, ఏప్రియల్ 6న సుంకపూరు, ఏప్రియల్ 8న అన్నవరం, ఏప్రియల్ 16న బి.కె.పల్లి, ఏప్రియల్ 26న చినబొడ్డేపల్లి, మే 3న బోడపాలెం, మే 7న పి.కొత్తపల్లి గ్రామాలలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు.

5 నుంచి రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష

నక్కపల్లి: జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం ఈనెల 5వ తేదీ నుంచి ప్రారంభం కానుంది. మొదటి విడత మాదిరిగానే సచివాలయాల పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తారు. ఈనెల 5వ తేదీ నుంచి జూన్ 28వ తేదీ వరకు ఆరోగ్య సురక్ష శిబిరాలు నిర్వహించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ కార్యక్రమంలో భాగంగా ఆరోగ్యశ్రీ కార్డులను లబ్ధిదారులందరికి అందజేసేలా చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. శిబిరాల నిర్వాహణ నిమిత్తం ప్రతి సచివాలయానికి ప్రభుత్వం రూ.30వేలు జమ చేయడం జరిగింది.

మండలంలో వైద్య శిబిరాలు ఇలా..

ఈ నెల 5వ తేదీన దేవవరం, 9న జానకయ్యపేట, 19న దోసలపాడు, 23న వేంపాడు, ఫిబ్రవరి 2 న డొంకాడ, 9న రాజయ్యపేట, 13న ఉపమాక, 27న ఉద్దండపురం, మార్చి 4న కాగిత, 12న పెదతీనార్ల, 22న చందనాడ, 26న చినదొడ్డిగల్లు, ఏప్రిల్ 2న డీఎల్‌పురం, 8న నక్కపల్లి1, 16న చినదొడ్డిగల్లు-2, 23న అమలాపురం, మే14న పెద బొడిగల్లం, 21న జానకయ్యపేట, 31న నక్కపల్లి-2, జూన్14న రేబాక, 28న బంగారయ్యపేట సచివాలయాల్లో ఈ వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్టు ఎంపీడీవో శ్రీనివాసరావు, తహసీల్దార్ అంబేద్కర్ తెలిపారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే కన్నబాబు



తంగేడులో యూటీఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న వైస్ ఎంపీపీ సీతారామరాజు

అచ్యుతాపురం : ఏపీటీఎఫ్ డైరీ, క్యాలెండర్‌ను ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) సోమవారం ఆవిష్కరించారు. కొండకర్ల గెస్ట్ హౌస్‌లో ఉన్న ఎమ్మెల్యే కన్నబాబును ఏపీటీఎఫ్ మండల కమిటీ సభ్యులు కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన క్యాలెండర్, డైరీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, ఏపీటీఎఫ్ సభ్యులు పి.నాగేశ్వరరావు, ఎం.ఎస్ మూర్తి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

యూటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

కోటవురట్ల : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో యూటీఎఫ్ ముందుంటుందని వైస్ ఎంపీపీ ఆర్.ఎస్.సీతారామరాజు కితాబునిచ్చారు. తంగేడులో యూటీఎఫ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఓ మంచి లక్ష్యంతో పాఠశాలను అభివృద్ధి చేస్తోందని, అందుకు ఉపాధ్యాయులు సహకారం అందించాలన్నారు. యూటీఎఫ్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జె.నర్సింగరావు, ప్రసాదరావు పాల్గొన్నారు.

గ్రీన్‌క్లబ్ ద్వారా పర్యావరణ పరిరక్షణకు కృషి

అనకాపల్లి: గ్రీన్‌క్లబ్ ద్వారా పర్యావరణ పరిరక్షణ, జాగృతి కార్యక్రమాలను క్లబ్ వ్యవస్థాకుడు కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ చేపట్టడం అభినందనీయమని సంఘ సేవకులు కర్రి సన్యాసినాయుడు అన్నారు. స్థానిక మార్కెట్‌యార్డులో సోమవారం క్లబ్ 9వ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్లబ్ కృషి ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమన్నారు. కొణతాల ఫణిభూషణ్ శ్రీధర్ మాట్లాడుతూ దేశం, ప్రకృతి, ప్రపంచం క్షేమంగా ఉండాలని ఆకాంక్షించారు. పర్యావరణ పరిరక్షణతో భవిష్యత్ మానవాళి మనుగడ ఆధారపడి ఉందన్నారు. పర్యావరణ పరిరక్షణపై క్లబ్ సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. అంతకు ముందు క్లబ్ డైరీని ఆవిష్కరించి, పర్యావరణ హిత జ్యూట్ బ్యాగ్‌లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో అటవీశాఖ మాజీ అధికారి బీరా వినోద్‌కుమార్, గౌరవాధ్యక్షులు పెంటకోట ఉమామహేశ్వరరావు, యల్లపు సూరి అప్పారావు, సభ్యులు కాండ్రేగుల సత్యనారాయణ, కర్రి హనుమంతరావు, నైౠట్టి సత్తిబాబు, బేతాళం శేషసాయి, వీఎస్ఎస్ రామకృష్ణ, గంట్ల కృష్ణ, కుంచం నూకయ్యశెట్టి తదితరులు పాల్గొన్నారు.

చలపతిరావు ఆశయ సాధనకు కృషి



చలపతిరావు చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న పార్టీ నేతలు

అనకాపల్లి: బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు, స్వర్గీయ పీవీ చలపతిరావు ఆశయసాధనకు పార్టీ నేతలు పని చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు అన్నారు. స్థానిక ఎన్టీఆర్ క్రీడా మైదానం వద్ద సోమవారం చలపతిరావు ప్రథమ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చలపతిరావు చిత్రపటానికి పార్టీ నేతలు పూలమాల వేసి, నివాళి అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నేతలు భర్నికాన నర్సింహమూర్తి, కె.ప్రభాకర్, గంగుపాం నాగేశ్వరరావు, కోలపర్తి శ్రీనివాసరావు, కొడుకుల వెంకటరావు, గోకువాడ శ్రీరాములు, అలమండ శ్రీనివాసరావు, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రతినిధి కొండబాబు, కార్యదర్శి కర్రి రామకృష్ణ, ఉడా రమేష్, వి.నర్సింగ్‌యాదవ్, జి.భక్తసాయిరాం పాల్గొన్నారు.

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు



నక్కపల్లిలో వీసం రామకృష్ణకు శుభాకాంక్షలు తెలుపుతున్న ప్రజాప్రతినిధులు



అడ్డురోడ్డులో న్యూఇయర్ వేడుకల్లో అమ్మాజీకి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



ఎమ్మెల్యే కన్నబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు



కొరుప్రోలు క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే గొల్ల బాబూరావును సత్కరిస్తున్న నాయకులు



శ్రీదేవి, భూదేవి సమేత వల్లభనారాయణస్వామికి హారతినిస్తున్న అర్చకుడు గోపాలకృష్ణ



వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న నాయకులు



కాకివానివీధి జేసీపీఎఫ్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవ సోదరులు



కొండకర్ల గెస్ట్ హౌస్ వద్ద ఎమ్మెల్యే కన్నబాబుకు శుభాకాంక్షలు తెలుపుతున్న పార్టీ నేతలు



చీరలు పంపిణీ చేసిన రాయి రమేష్ బాబు

నక్కపల్లి : ఆంగ్ల నూతన సంవత్సర వేడుకలను సోమవారం ప్రజలు ఘనంగా జరుపుకొన్నారు. పలువురు ప్రజాప్రతినిధుల ఇళ్లు, అధికారుల కార్యాలయాలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడానికి వచ్చే వారితో సందడిగా మారాయి. నక్కపల్లిలో రాష్ట్ర కాపు కార్పొరేషన్, ఏపీయుఎఫ్ఐడీసీ డైరెక్టర్ వీసం రామకృష్ణ ఇంటికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పడానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలివచ్చారు. ఎంపీపీరత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపీపీలు ఈశ్వరరావు, నానాజీ, పీఏసీఎస్ పర్సన్ ఇన్‌చార్జ్‌లు మణిరాజు, పాపారావు, సర్పంచ్‌లు భార్గవ్, సాదిరెడ్డి శ్రీను, సురేష్‌వర్మ, కొండలరావు, రాజబాబు, రత్నకుమారి, వెదుళ్ల రమణ, ఆనందరావు, మైలపల్లి శ్రీను, పొడగట్ల వెంకటేష్, ఎంపీటీసీలు గంటా తిరుపతిరావు, సత్తిబాబు, కొల్నాటి బుజ్జి, నిట్ల గోవిందు, తంగెళ్ల కృష్ణ, పక్కుర్తి రమణ, కాసుబాబు, పార్టీ నాయకులు, వీఆర్వోలు, కార్యదర్శులు, ఉపాధ్యాయ నేతలు తరలివచ్చి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు శీరం నర్సింహమూర్తికి పలువురు నాయకులు, కార్యకర్తలు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పీఏసీఎస్ అధ్యక్షుడు తాతబాబు, మాజీ ఎంపీపీ బాబ్జి, సింహాచలం దేవస్థానం సభ్యురాలు శేషారత్నం, ఎంపీటీసీలు బచ్చలరాజు, చంద్రరావు, సర్పంచ్‌లు కిల్లాడ కృష్ణ,, ముసలయ్య, కర్రిశ్రీను, అల్లు రమణ, నర్సింహమూర్తి జేసీఎస్ కన్వీనర్ గోవిందు, బాబూరావు శుభాకాంక్షలు తెలిపిన వారిలో ఉన్నారు.

కోటవురట్ల: న్యూ ఇయర్ వేడుకలతో చర్చిలు హోరెత్తాయి. సాంస్కృతిక కార్యక్రమాలతో సందడిగా మారాయి. స్థానిక క్రీస్తు కృపాలయ బాప్టిస్టు చర్చిలో డిసెంబర్ 31 వేడుకలను అర్ధరాత్రి 12 గంటలకు వరకు ఘనంగా నిర్వహించారు. సండే స్కూల్ విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. తంగేడులోని మాజీ ఎమ్మెల్సీ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్.సీతారామరాజు నివాసాలలో వేడుకలు ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ నాయకులు సిద్ధాబత్తుల సత్యనారాయణ, ఆర్.ఎస్.సత్యనారాయణరాజు, నారాయణమూర్తి రాజు, రాజగోపాలరాజు, మండల పరిషత్ అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ మాజీ సభ్యురాలు వెంకటలక్ష్మి పాల్గొన్నారు. జెడ్పీటీసీ సిద్ధాబత్తుల ఉమాదేవి నివాసంలోనూ న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా జరిగాయి.

ఆలయాలకు పోటెత్తిన భక్తులు

రాంబిల్లి : కొత్త ఏడాదిలో అంతా శుభం జరగాలని కోరుకుంటూ భక్తులు ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. దిమిలిలో నగ్నేశ్వరస్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు జరిగాయి. శ్రీదేవి, భూదేవి సమేత వల్లభనారాయణస్వామికి నూతన వస్త్రాలు, పుష్పాలతో అలంకరించారు. అలాగే నూతన సంవత్సరం సందర్భంగా నాయకుల ఇళ్ల వద్ద సందడి నెలకొంది. ఎమ్మెల్యే రమణమూర్తిరాజు(కన్నబాబు), డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్‌లకు వైఎస్సార్‌సీపీ శ్రేణులు పుష్పగుచ్ఛాలు అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జెడ్పీటీసీ నాగరాజు, ఎంపీపీ జి.శిరీష, ఆమె భర్త శ్రీనుబాబులకు పలువురు పుష్పగుచ్ఛాలు అందించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దిమిలిలో మాజీ ఎంపీ పప్పల చలపతిరావుకు పలువురు జన్మదిన, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

నాయకులకు శుభాకాంక్షల వెల్లువ

మునగపాక : నూతన సంవత్సరం పురస్కరించుకుని ఎంపీపీ జయలక్ష్మి, జెడ్పీటీసీ పెంటకోట స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, సచివాలయాల మండల కన్వీనర్ పాలిమేర గణేష్ తదితరులు ఎమ్మెల్యే రమణమూర్తిరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మలకు శుభాకాంక్షలు తెలిపారు. మునగపాకలోని బొడ్డేడ క్యాంపు కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్‌కు పార్టీ నాయకులు, అధికారులు పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణను కలిసిన బొడ్డేడ ప్రసాద్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛాలు అందజేశారు.

కొత్త ఏడాదిలో సుఖ శాంతులు వెల్లి విరియాలి

ఎస్.రాయవరం : నూతన సంవత్సరంలో ప్రతి ఒక్కరూ సుఖశాంతులతో ఉండాలని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. కొరుప్రోలు క్యాంపు కార్యాలయంలో న్యూ ఇయర్ వేడుకలు నియోజకవర్గ నాయకులు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే బాబూరావుకు పుష్పగుచ్ఛాలు, గజమాలలో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పీఏసీఎస్ చైర్‌పర్సన్ నాగరాజు, నక్కపల్లి మండల పార్టీ అధ్యక్షుడు శీరం నరసింహమూర్తి పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఎంపీపీ లోవలక్ష్మి, జెడ్పీటీసి కాకర దేవి, జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు కేక్ కట్ చేసి న్యూ ఇయర్ వేడుకలు నిర్వహించారు. అడ్డురోడ్డులో రాష్ట్ర ఎస్సీ కమిటీ చైర్మన్ పెదపాటి అమ్మాజీ ఆధ్వర్యంలో న్యూ ఇయర్ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

యలమంచిలి రూరల్ : ప్రజలంతా నూతన సంవత్సరంలో సుఖ సంతోషాలతోపాటు ఆయురారోగ్యాలతో జీవించాలని యలమంచిలి ఎమ్మెల్యే కన్నబాబు ఆకాంక్షించారు. సోమవారం కొండకర్లలో ఎమ్మెల్యేకు యలమంచిలి వైఎస్సార్‌సీపీ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేక్ కట్ చేశారు. ఎంపీపీ బోదెపు గోవింద్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయ్యదొర, మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు త్రినాథ్ తదితరులు పాల్గొన్నారు.

చర్చిల్లో ప్రార్థనలు

పట్టణంలో చర్చిల్లో కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని ఆదివారం అర్ధరాత్రి నుంచి ప్రత్యేక ప్రార్థనలు జరిగాయి. కాకివానివీధి జేసీపీఎఫ్ చర్చి, ఏబీసీ చర్చిల్లో న్యూ ఇయర్ వేడుకలు జరిగాయి. కేక్ కట్ చేసి ఒకరికొకరు తినిపించుకున్నారు. జగదీష్ పాల్, పీటర్, కరుణ పాల్గొన్నారు.

అచ్యుతాపురం: కొండకర్ల ఆవ వద్ద గెస్ట్‌హౌస్‌లో ఉన్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు (కన్నబాబు), డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మలను నియోజకవర్గానికి చెందిన అధికారులు, వైఎస్సార్‌సీపీ నాయకులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

ఏఎంబీ చర్చిలో న్యూ ఇయర్ వేడుకలు

పాయకరావుపేట : అరట్లకోట ఏఎంబీ చర్చిలో నూతన సంవత్సర వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. చర్చి బిషప్ డాక్టర్ కె.సుధాకర్ రాజు వాక్య సందేశం అందజేశారు. నూతన సంవత్సరం క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. రాయి రమేష్ బాబు, కుటుంబ సభ్యులు సంఘంలోని మహిళలకు చీరలు పంపిణీ చేశారు.